RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 363 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 22 శనివారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో వర్ష సూచన

## అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశం



హైదరాబాద్ / నగరనిజం : ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో ఈదురు గాలులు, వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సీఎం ఎ. రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. అన్ని విభాగాల అధికారులు సన్నద్ధంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పరిస్థితిపై సంబంధిత జిల్లాల కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సీఎం ఆదేశించారు. అనంతరం కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన శాంతి కుమారి, రానున్న 48 గంటల్లో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముండటంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# గ్రామీణాభివృద్ధికి నాబార్డు సహకారం అందించాలి -సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ / నగరనిజం : రాష్ట్రంలోని గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన పథకాలకు గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి )కింద తగిన విధంగా సహకరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) చైర్మన్ షాజీ కృష్ణన్ వీను కోరారు. రాష్ట్రానికి తక్కువ వడ్డీకి రుణాలను అందజేయాలని ఈ సందర్భంగా కోరారు. నాబార్డు చైర్మన్ షాజీ కృష్ణన్ వీ, బ్యాంకు ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సహకార సొసైటీలను బలోపేతం చేయడంతో పాటు కొత్తగా మరిన్ని సహకార సొసైటీలను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. మైక్రో ఇరిగేషన్‌కు నిధులు కేటాయించడంతో పాటు స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సూచించారు. ఐకేపీ, గోడౌన్లు, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి మిల్లింగ్ సామర్థ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణ బాధ్యతను నాబార్డుకు అప్పగించాలని సీఎం సూచించారు. కొత్త గ్రామ పంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంపునకు నిధులు కేటాయించాలని కోరారు. నాబార్డు అమలు చేస్తున్న పథకాల కింద ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నిధులను మార్చి 31లోగా పూర్తిగా వినియోగించుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో నాబార్డు పరిధిలోని స్కీములన్ని వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పది' పరీక్ష తొలిరోజు ప్రశాంతం

- విద్యార్థుల హాజరుశాతం 99.70% విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు
- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆర్జెడి, డిఇఓ




నాగర్ కర్నూల్ జిల్లా మార్చి 21 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా శుక్రవారం తొలి రోజు ప్రశాంతంగా ముగిసిందని, నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం 60 పరీక్ష కేంద్రాల్లో 10,557 మంది విద్యార్థులు నేటి టెన్త్ పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 10,528 మంది విద్యార్థులు హాజరయ్యారు. తొలిరోజు 99.70శాతం మంది పరీక్ష రాశారు. రెగ్యులర్ విద్యార్థుల్లో 29 మంది విద్యార్థులు నేటి పరీక్షకు గైర్హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, సిఎన్ఆర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పరీక్ష కేంద్రాలను డీఈఓ రమేష్ కుమార్ తో కలిసి అదనపు కలెక్టర్ పి అమరేందర్ తనిఖీ చేశారు. ప్రతీ గదికి తిరిగి విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును పరిశీలించారు. సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఎగ్జామ్ సెంటర్‌లోకి అనుమతించొద్దని ఎగ్జామినర్లకు సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చూడాలన్నారు. పక్క వారితో మాట్లాడకుండా విద్యార్థులు ఎవరంతలో వారు పరీక్ష రాసేలా చూడాలని, కాపీయింగ్‌కు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచిన, ఇతర సదుపాయాలను పరిశీలించారు. పట్టణంలో 7 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించినట్లు డీఈవో తెలిపారు. పదో తరగతి పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాల్లో శుక్రవారం జరిగిన తొలి రోజు మొదటి భాష పరీక్షా ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని డిఇఓ తెలిపారు. అమ్రాబాద్ మండలంలోని దోమల పెంట పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ పి అమరేందర్, కల్వకుర్తి పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను రాష్ట్ర పరిశీలకురాలు ప్రాంతీయ విద్యా సంచాలకులు, పదవ తరగతి పరీక్షల జిల్లా పరిశీలకురాలు విజయలక్ష్మి తనిఖీ చేశారని, 4 టీములతో పర్యవేక్షణాధికారులు జిల్లాలోని 37 పరీక్షా కేంద్రాలను తొలిరోజే తనిఖీ చేసి పదో తరగతి పరీక్షలను అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకున్నట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. మొదటిరోజు పరీక్షలో ఎలాంటి మాల్ ప్రాక్టీసింగ్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. అంతకు ముందు ఉదయం 8 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా పోలీసు శాఖ నుంచి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వైర్లెస్ సెట్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని 18 పోలీస్ స్టేషన్లో పరిధిలోని 60 పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ అధికారులకు పోలీస్ స్టేషన్ నుంచి ప్రశ్న పత్రాల తరలింపుతో పాటు పరీక్షల విధుల నిర్వహణ బాధ్యతలతో పాటు పరీక్షల అనంతరం జవాబు పత్రాలను అత్యంత జాగ్రత్తగా సీల్ చేసి ఎంపిక చేసిన పోస్ట్ ఆఫీస్ లో అందజేసే వరకు అధికారు లు పారదర్శకంగా సజావుగా నిర్వహించేందుకు స్పష్టమైన ఆదేశాలను డిఇఓ రమేష్ కుమార్ జారీ చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పరీక్షలను అత్యంత జాగ్రత్తగా కొనసాగించాలని పలు సూచనలు సూచించారు. పరీక్షల నిర్వాహణలో పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, నోడల్ అధికారి కురుమయ్య, మండల విద్యాధికారులు శంకర్ నాయక్, భాస్కర్ రెడ్డి, చంద్రుడు నాయక్, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సెక్షన్ క్లర్క్ సాయి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప టెంపుల్ దేవాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్



షాద్నగర్ ప్రతినిధి మార్చి 21 నగర నిజం అయ్యప్ప స్వామి దేవాలయం అత్యద్భుతంగా నిర్మించడం ఎంతో గొప్ప విషయమని భక్తుల విశేష కృషిని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ మనస్ఫూర్తిగా ప్రశంసించారు. కనివిని ఎరుగని రీతిలో నందిగామ మండల కేంద్రం సమీపంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయం విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ధ్వజస్తంభం ప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ధ్వజస్తం దాత గాంధీ నగర్ కాలనీ చెందిన మాజీ వార్డు సభ్యులు వేణుగోపాల్ కావడం విశేషం. ఈ సందర్భంగా ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్త సమాజం అంజయ్యను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఓం స్వామియే శరణమయ్యప్ప భక్త జనుల శరణు ఘోషతో పవిత్ర క్షేత్రం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో గురుస్వామి లక్ష్మయ్య, ఆలయ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, వెంకట్ రెడ్డి, శ్రవణ్ పట్వారీ, హరిజీవన్ స్వామి, బంటారం సుదర్శన్ గౌడ్ స్వామి నవపేట్ శేఖర్ గౌడ్, నారాయణ, నరసింహ యాదవ్, కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కాలనీ మజీదు వద్ద మైనార్టీ నాయకుడు ఇఫ్తార్ విందు పాల్గొన్న యువనాయకులు రవీందర్ యాదవ్, నరేందర్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 21 నగర నిజం రంజాన్ మాసంలో ఉపవాస దీక్షను పూర్తిచేసే పవిత్ర క్షణాన్ని ఇఫ్తార్ గా పిలుస్తారని బీఆర్ఎస్ యువ నాయకుడు వై.రవీందర్ యాదవ్ అన్నారు. గురువారం షాద్ నగర్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో గల మజీదు వద్ద మైనార్టీ నాయకుడు సాదక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న అనంతరం మాట్లాడారు. రంజాన్ పర్వదినాన ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు చేస్తే మంచి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇందులో బాగానే ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి ఉపవాస దీక్షలను విరమించే ఇఫ్తార్ విందును అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు చింటూ, సుధీర్, బిక్షపతి, మోబిన్ ఘోరీ, చీపిరి రవి యాదవ్, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), జూపల్లి శంకర్, చిన్న యాదగిరి, నిజాం, షబ్బీర్, మహమూద్, పవన్ సింగ్, విష్ణు, శివ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్ భూపాల్ గౌడ్ బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి మార్చి 21 నగర నిజం భారతీయ జనతా పార్టీ రూరల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గా నియమితులైన రాజ్ భూపాల్ గౌడ్ గారిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు వారితో పాటు బిజెపి చేనేత విభాగం రాష్ట్ర కన్వీనర్ మచ్చ సుధాకర్ రావు,బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్,మోహన్ సింగ్,చేగు సుధాకర్, కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు మిద్దె గణేష్, సీనియర్ నాయకులు నల్లవోలు ప్రతాప్ రెడ్డి,గోవర్ధన్ గౌడ్,బాల్ రెడ్డి, కరెడ్ల నరేందర్ రెడ్డి,అశోక్ గౌడ్,రంగన్న గౌడ్,ఇంద్రసేన రెడ్డి,రోడ్ల ప్రశాంత్ గౌడ్,ఆంజనేయులు, జెట్టూరి గోపాల్ గౌడ్, వెంకటేష్ గౌడ్,వనం శ్రీనివాస్, ఆనంద్ రెడ్డి, శ్రావణ్, సురేష్ నాయక్,శ్రీధర్ చారి, హన్మంత్ నాయక్, శ్రీకాంత్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రానికి స్వంత ఖర్చులతో వాహన సదుపాయం

- బీజేవైఎం రాష్ట్ర నాయకుడు ప్రవీణ్ రెడ్డి :





నారాయణపేట,మార్చి 21,( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని గున్ముక్ల గ్రామానికి చెందిన బీజేవైఎం రాష్ట్ర నాయకుడు ప్రవీణ్ రెడ్డి తన స్వంత ఖర్చుతో గున్ముక్ల, మంత్రోనిపల్లి, ఎంనోనిపల్లి గ్రామాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు ధన్వాడ పరీక్ష కేంద్రానికి చేర్చడానికి రెండు వాహనాలను సమాకూర్చారు. ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ గున్ముక్ల గ్రామం నుండి ధన్వాడ పరీక్ష కేంద్రానికి చేరుకోవడానికి సరైన రవాణా సౌకర్యం లేనందువల్ల గత రెండు సంవత్సరాల మాదిరిగా ఈ సంవత్సరం కూడా రవాణా సౌకర్యం కల్పించానని, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సూచన మేరకు బాలురు, బాలికలకు వేరువేరుగా వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, యువకులు ప్రవీణ్ రెడ్డిని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మిరెడ్డి, కృష్ణయ్య, గురునాథ్ రెడ్డి,నర్సిములు గౌడ్, రవి గౌడ్, రవి, శ్రీకాంత్, సతీష్, కళ్యాణ్, సోను, శివ, భరత్, నరేష్, నాని, ఉపాధ్యాయులు, యువకులు పాల్గొన్నారు.

# బాస్కెట్‌బాల్ కోర్టు నిర్మించాలని వినతి



నారాయణపేట, మార్చి 21, ( నగర నిజం): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలంలో అన్ని క్రీడలలో నిష్ణాతులైన క్రీడాకారులు ఉన్నారు బాస్కెట్బాల్ కోర్టు లేనందున ఈ క్రీడలో పాల్గొనలేకపోతున్నారని కావున బాస్కెట్బాల్ కోర్టు ధన్వాడ మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో మరియు కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాలలో కొండాపూర్ లో బాస్కెట్బాల్ కోర్టును నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి కి డాక్టర్ రామ్మోహన్ గౌడ్ ఫిజికల్ డైరెక్టర్ స్పోర్ట్స్ అకాడమీ కోచ్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# పకడ్బందీగా పదో తరగతి పరీక్షలు











నారాయణపేట,మార్చి 21,( నగర నిజం):పదవ తరగతి పరీక్షల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలోని వివిధ పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు సిబ్బంది. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద 200 మీటర్ల వరకు ప్రజలు ఎవరు గుంపులు గుంపులుగా ఉండకుండా చూడాలని, పరీక్ష మొదలు నుండి పూర్తయి పేపర్లు రిటన్ వెళ్లే వరకు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

# భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్

- పేట డీఎస్పీ నల్లపు లింగయ్య



నారాయణపేట,మార్చి 21,( నగర నిజం ):నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్యానాయక్ తండాలో భార్యను హత్య చేసిన నిందితుడు భర్తను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి నల్లపు లింగయ్య శుక్రవారం మధ్యాహ్నం పత్రిక సమావేశం ఏర్పాటు చేసి నిందితుడి వివరాలు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ... నారాయణపేట మండల, పరిధిలోనీ రెడ్య నాయక్ తాండలో నిన్న (తేది:20.03.2025) నాడు జరిగిన హత్యకు సంబంధించిన నిందితుడు వినోద్ నాయక్ %o/శీ% శంకర్ నాయక్ వయస్సు 20 సం.లు నిందితుడి మేనమామ కూతురు అయిన శారు రాథోడ్ %ణ/శీ% లోక్య నాయక్ వయస్సు 20 సం.లు మిదితండకు చెందిన అమ్మాయితో దాదాపు రెండు నెలల క్రితం (21.01.2025) నాడు పెద్దలు వివాహం చేశారు, కానీ నిందితుడినికి శారు రాథోడ్ తో పెళ్లి ఇష్టం లేదు. తన తల్లి యొక్క అన్న కూతురు కనుక వద్దు అని ఎదురు చెప్పకుండా పెళ్లి చేసుకున్నాడు. అప్పడి నుండి ఇద్దరు దూరంగానే ఉంటున్నారు. కాని నిందితుడినికి వేరే అమ్మయిని పెళ్లి చేసుకోవాలని ఆలోచన మనసులో బలంగా ఉండెను. ఎలాగైనా శారు రాథోడ్ ని అడ్డు తొలగించుకోని వేరే అమ్మయిని పెళ్లి చేసుకోవాలని తేది:19.03.2025 నాడు రాత్రి అందాజ 0800 గంటల సమయంలో నిందితుడు తన భార్య శారురాథోడ్ తో ఎలాంటి కారణం లేకుండా గొడవ పెట్టుకొని, ఆమెను కొట్టినాడు. తర్వాత నిందుతుని తల్లిదండ్రులు వచ్చి ఎందుకు గొడవ పెట్టుకొని కొడ్డుతున్నావు అని అడుగాగ, నిందితుడు ఇంట్లో నుంచి బయటకి వెళ్ళిపోయాడు. తర్వాత అదే రోజు రాత్రి 1000 గం.. సమయంలో నిందుతుడు తిరిగి ఇంటికి వచ్చి, ఎలాగైనా తన భర్యను చంపాలనే ఉద్దేశ్యంతో తన భార్యతో మళ్ళి గొడవ పెట్టుకొని,ముందే వేసుకొన్న పథకం ప్రకారం ఆమె గొంతును తన రెండు చేతులతో గట్టిగ నొక్కగా ఊరిపి ఆడక కొద్ది సేపు తర్వాత ఆమె చనిపాయింది. ఇట్టి నేరం తన మిధకు రాకుండా ఆమె చనిపొయిన తరవాత చిరెతో వూరివేసుకోన్నట్లు నమ్మించడానికి మరియు ఎదో పురుగుల మందు తాగి మరణించింది అని నమ్మించడానికి ప్రయత్నం చేసినాడు కానీ అది కుదరక పోవడం తో అక్కడినుండి పారిపోయాడు నిందితుడు ఈరోజు నారాయణపేట పట్టణంలో బారంబవి దగ్గర ఉండగా అతని అదుపులోకి తీసుకొని మృతురాలిని చంపడానికి ఉపయోగించిన చీర ను స్వాధీనం చేసుకోనీ నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి లింగయ్య తెలిపారు. ఈ కేసు ఇన్వెస్టిగేషన్ ఇన్చార్జ్ ఆఫీసర్ మరికల్ సీఐ రాజేందర్ రెడ్డినీ, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లునీ, పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

# అసంఘటిత రంగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటే అక్రమ అరెస్టులా!?




నారాయణపేట,మార్చి 21, ( నగర నిజం): తెలంగాణ రాష్ట్రంలో బిల్డింగ్ కార్మికులు , బీడీ కార్మికులు ట్రాన్స్పోర్ట్, హామాలి, సెక్యూరిటీ గార్డ్స్ తదితర అసంఘటిత రంగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నేడు సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాదులో మహాధర్నకు పిలుపునివ్వడం జరిగిందని సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్ రామ్ తెలిపారు అయితే ఈ మహా ధర్నాను అడ్డుకునేందుకు ప్రభుత్వం ఎక్కడికక్కడే సిఐటియు నాయకులను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం నిరంకుశ పాలనకు నిదర్శనమని విమర్శించారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించకుండా కార్మిక నేతలను అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు. ఈరోజు ఉదయమే నారాయణపేట లో సీఐటీయూ జిల్లా అధ్య క్షులు వెంకట్రామిరెడ్డి జిల్లా కార్యదర్శి బాల్ రాం, దామరగిద్దలో సీఐటీయూ నాయకుడు జోషి ని అరెస్టు చేసి సంబంధిత పోలీస్ స్టేషన్ లకు తరలించడం దారణమని విమర్శించారు .అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కార్మిక నేతలను అరెస్ట్ పైన ప్రభుత్వం దృష్టి పెట్టడం కంటే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# హనుమన్ పల్లి గ్రామంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



నారాయణపేట,మార్చి 21, ( నగర నిజం): నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని హనుమాన్ పల్లి గ్రామంలో కులగణన చేసి అసెంబ్లీ లో బీసీ బిల్లు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎంఎల్ఏ చిట్టెం పర్ణిక రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. బీసీల ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోకొండారెడ్డి, కాలప్ప,రాషోద్దిన్,. తిరుపతి రెడ్డి,కొండ రెడ్డి, .మొనప్ప,.వెంకట్ రెడ్డి, సత్యనారాయణ,.హన్మంతు రెడ్డి,వెంగయహ,నర్సింలు,వెంకటేష్,సాయిలుమనేమ్మ మల్లమ, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ప్రజలకు డ్రైనేజీ నీరు తాగిస్తారా

## - పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మండిపాటు-

- జంట జలాశయాలు మురికి కూపంగా మారాయని కార్తీక్ రెడ్డి ఆందోళన
- హిమాయత్ సాగర్ లోకి డ్రైనేజీ నీరు చేరుతున్న వైనాన్ని వీడియో రూపంలో బయటపెట్టిన కార్తీక్ రెడ్డి
- జంట జలాశయాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని హైడ్రా కమీషనర్ రంగనాథ్ కు కార్తీక్ రెడ్డి వినతి
- తక్షణమే జీఓ 111 నిబంధనలను ఎత్తివేయాలని కార్తీక్ రెడ్డి డిమాండ్





రాజేంద్రనగర్, మార్చి 21(నగరనిజం ప్రతినిధి):తాగునీటి పేరుతో హైదరాబాద్ జంట నగరాల ప్రజలకు డ్రైనేజీ నీరు తాగిస్తారా అని ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు బీఆర్ఎస్ సీనియర్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి. చెరువుల ఆక్రమణల విషయం దేవుడెరుగు గానీ ముందు హైదరాబాద్ జంట జలాశయాలు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హైడ్రా కమీషనర్ రంగనాథ్ కు సూచించారు. జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ లో డ్రైనేజీ నీరు కలిసి కలుషితం అవుతున్నాయని అందువల్ల ఈ నీరు ప్రజలకు తాగేందుకు ఎందుకూ పనికిరాదన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. మరోవైపు జిల్లా అభివృద్ధికి అవరోధంగా పరిణమించిన జీవో 111 నిబంధనలను తక్షణమే ఎత్తివేయాలని కార్తీక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ జంట నగరాలకు తాగునీటిని అందించే ప్రధాన జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ లోకి డ్రైనేజీ లేరు ఏ విధంగా వచ్చి చేరుతుందో కళ్లకు కట్టేలా వీడియో రూపంలో శుక్రవారం నాడు బట్ట బయలు చేశారు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ పరిసర ప్రాంతాలతో పాటు ఉస్మాన్ సాగర్ పరిధిలోని గండిపేట మండలాల నుండి డ్రైనేజీ నీరు వచ్చి నేరుగా జంట జలాశయాల్లో ఏ విధంగా కలుస్తున్నాయో నిరూపించేందుకు కార్తీక్ రెడ్డి వీడియో రూపంలో బహిర్గతం చేశారు. శంషాబాద్, గండిపేట మండలాల ప్రాంతాల్లో వివిధ కాలనీల నుండి ప్రతిరోజు వెలువడుతున్న డ్రైనేజీ నీరు నేరుగా వచ్చి హిమాయత్ సాగర్ లో కలుస్తోందని కార్తీక్ రెడ్డి తెలిపారు. డ్రైనేజీ నీటితో కలుషితమవుతున్న నీటిని హైదరాబాద్ జంట నగరాల ప్రజలకు తాగునీటి పేరుతో సరఫరా చేస్తున్నారని, ప్రజలు డ్రైనేజీ వేటిని తాగి ఆరోగ్యాలు పాడు చేసుకోవాలా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చెరువుల పరిరక్షణ పేరుతో హైడ్రా చేపడుతున్న కూల్చివేతల సంగతి తర్వాత చూద్దాం కానీ ముందు జంట జలాశయాలు కలుషితం కాకుండా కాపాడాలని ఆయన హైడ్రా కమీషనర్ రంగనాథ్ కు సూచించారు. మరోవైపు నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు చెబుతున్నారని, అయితే నీటి ఎద్దడి మాట ఎలా ఉన్నా ముందు హైదరాబాద్ జంట జలాశయాలు డ్రైనేజీ నీటితో నిండకుండా చర్యలు తీసుకోవాలని కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. హిమాయత్ సాగర్ జలాశయంలోకి డ్రైనేజీ నీరు ఏ విధంగా వచ్చి చేరుతుందో కావాలంటే మంత్రి శ్రీధర్ బాబు వచ్చి చూడాలని కార్తీక్ రెడ్డి సూచించారు.

- **జీవో 111 నిబంధనలను ఎత్తివేయండి - పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**

రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ తో పాటు 84 గ్రామాల్లో అభివృద్ధికి అవరోధంగా పరిణమించిన జీవో 111 నిబంధనలను తక్షణమే ఎత్తివేయాలని పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో 111 నిబంధనలను ఎత్తివేయాలని విషయం పై గడిచిన కొంతకాలంగా తాను నిర్విరామంగా పోరాటం కొనసాగిస్తున్నట్లు గుర్తు చేశారు. హైదరాబాద్ జంట జలాశయాలు ప్రజలు తాగేందుకు అణువుగా లేనప్పుడు జీవో 111 నిబంధనలను అమలు చేయడం లో అర్థం లేదన్నారు. రంగారెడ్డి జిల్లా సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తక్షణమే ఈ నిబంధనల ఎత్తి వేతకు చర్యలు తీసుకోవాలని కార్తీక్ రెడ్డి ప్రభుత్వానికి సూచించారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షున్ని కలిసిన బీజేవైయం నేతలు



ఇబ్రహీంపట్నం, మార్చి 21 ( నగరనిజం ) : భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాంభూపాల్ రెడ్డిని ఇబ్రహీంపట్నం బీజేవైయం నాయకులు శుక్రవారం నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. బీజేవైయం జిల్లా ఉపాధ్యక్షులు సురంపల్లి రూపక్ సాగర్, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బీజేవైయం ఉపాధ్యక్షులు మడుపోజు భారత్ చారిలు ఆయనను సన్మానించి జిల్లా అధ్యక్షులుగా నియమితులైనందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేవైయం నేతలు మాట్లాడుతూ.. జిల్లాతో పాటు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తామని తెలిపారు. పార్టీ ఆదేశాల ప్రకారం పని చేస్తామని చెప్పారు. మోడీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు.

# ఆలయ ప్రహరీ గోడ గ్రానైట్ నిర్మాణానికి గ్యారల శ్రీనివాస్ గౌడ్ కుటుంబం విరాళం



కుంట్లూరు /నగర నిజం : శ్రీ శ్రీ శ్రీ కాశీబుగ్గ సీతారామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రహరీ గోడ లోపల భాగం పూర్తిగా గ్రానైట్ నిర్మాణం చేయాలని గ్యారల శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ కమిటీకి మాట ఇచ్చారు. ఈ నిర్మాణానికి అంచనా వ్యయం రూ. 5 లక్షలు పైమాటే. అయితే, శ్రీరామనవమి నాటికి ఈ పనులు పూర్తయ్యే వీలులేకపోవడంతో, మహోత్సవాల అనంతరం వెంటనే ప్రారంభించాలని ఆలయ కమిటీ సభ్యులను గ్యారల శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ, గ్యారల శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి దేవాలయ దేవతల కృప ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

# కుంట్లూరు కాశీబుగ్గ సీతారామలింగేశ్వర స్వామి దేవాలయానికి రూ. 5 లక్షల విరాళం



కుంట్లూరు/నగర నిజం: కాశీబుగ్గ సీతారామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి బద్దం వర్షిణి రెడ్డి, హరీష్ రెడ్డి రూ. 5 లక్షలు విరాళంగా అందజేశారు. కీ.శే. బద్దం శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థంగా బద్దం ఊర్మిళ కోడలు, కుమారుడైన వీరు ఆలయ ప్రహరీ గోడ విస్తరణ అభివృద్ధి పనుల నిమిత్తం ఈ విరాళాన్ని ఆలయ కమిటీకి అందించారు. అలాగే, ఈ సంవత్సరం శ్రీరామనవమి రోజున అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. వీరి కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించేది లేదు..

- సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.జంగయ్య.



మొయినాబాద్,21(నగర నిజం):మొయినాబాద్.. కాంగ్రెస్ పార్టీని దాని ఎమ్మెల్యేను గాని విమర్శిస్తే సహించేదిలేదని సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.జంగయ్య అన్నారు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆయా పార్టీల నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను విమర్శిస్తున్నారని సూచించారు అభివృద్ధికి సహకరించాలని పేర్కొన్నారు తోల్కట్ట గ్రామంలో ప్రభుత్వ భూములకు సంబంధించి ఆయా టీవీ ఛానల్ పత్రికల్లో వచ్చిన కథనాలు ఎమ్మెల్యేకు గాని కాంగ్రెస్ పార్టీకి గాని ఎలాంటి సంబంధం లేదని సూచించారు అనవసరంగా కొందరు పని కట్టుకొని విమర్శలు చేస్తూ ఉన్నారని ఇకనుంచి పార్టీని ఎమ్మెల్యేను విమర్శిస్తే అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అసభ్యకర వాక్యాలు చేస్తూ ఉన్నారని అన్నారు విమర్శలు ఆరోపణలు మానుకొని అభివృద్ధికి కృషిచేద్దాం అని పేర్కొన్నారు ఈ సమావేశంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీశైలం అధ్యక్షుడు బొక్క వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులను భవిష్యత్తు తరాలకు అందించడమే లక్ష్యం చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి




మొయినాబాద్,21 (నగర నిజం): విద్యాదానం అన్ని దానాల్లోకంటే ఎంతో గొప్పదని సమాజానికి భావితరాలకు విద్యార్థులను అందించడమే తమ విద్యా సంస్థల ముఖ్య లక్ష్యమని చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్నగర్లో గల చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ యూనివర్సిటీలో అభ్యసించే విద్యార్థులను సమాజానికి భావితరాలకు అందించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. నగర శివారులో హిమాయత్నగర్లో యూనివర్సిటీలో అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. భారత ప్రభుత్వ విద్యా మంత్రుత్వ శాఖ ఉన్నత విద్య శాఖ వారి పూర్తి అనుమతులతో ఈ విశ్వవిద్యాలయాన్ని వరంగల్ నుంచి హైదరాబాద్కు విస్తరించడం జరిగిందని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు తక్కువ ఫీజుతో విద్యను అందిస్తు ఉన్నత విద్యకు వచ్చే విద్యార్థులు 98 శాతం మార్కులు సాధించిన వారికి తక్కువ ఫీజులు తీసుకోవడం జరుగుతుందన్నారు. జరగనున్న యూనివర్సిటీలో స్నాతకోత్సవానికి ముఖ్య అతిధిగా డైరెక్టర్ ఆఫ్ ది నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మా సూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసర్చ్ సూర్యనారాయణమూర్తి, ఉమ్మడి ఏపీ మాజీ మంత్రి ఏనుగుల పెద్దిరెడ్డి తదితరులు రానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి సాత్వికరెడ్డి, వైస్ ఛాన్సలర్ శంకర్ంగం, రిజిస్ట్రార్ రవీందర్, పబ్లిక్ రిలేషన్ అధికారి గాదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- విద్యార్థులకు మంచి వాతావరణం లో చదువుకునే అవకాశం కల్పించండి
- హాస్టల్ అభివృద్ధి,సమస్యలపై అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించిన జిల్లా కలెక్టర్
- విద్యార్థుల తల్లిదండ్రులు ఏమంటున్నారు?
- హాస్టల్స్ కి కలర్ వేయడం పూర్తి చేయండి
- వెల్ఫర్ అధికారులందరూ వసతి గృహాలను సందర్శించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 21 నగర నిజం:జిల్లాలో ఉండే అన్ని వసతి గృహాలలో మౌళిక సదుపాయాలు కలిపించి మంచి వాతావరణములో విద్యార్థులు చదువుకునే అవకాశం కలిపించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.శుక్రవారం క్యాంపు కార్యాలయం నుండి అన్ని వసతి గృహల వార్డెన్ లతో జూమ్ సమావేశం నిర్వహించారు.. కల్లెక్ట్రేట్ కార్యాలయ వి సి హాలు నందు ఎస్సి, బిసి, గిరిజన సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. వసతి గృహాల వార్డెన్ల తో అయన మాట్లాడుతూ జిల్లా లో ఉండే అన్ని వసతి గృహాలకు ఇప్పటికే మంజూరు చేసిన నిదులతో వసతి గృహాలలో రిపేర్ పనులు పూర్తి చేశామన్నారు. పనులకు సంబంధించిన ప్రతి హాస్టల్ లో రూఫ్ లీకేజీ, టై లెట్స్ , రన్నింగ్ వాటర్, కిటికీలు, తలుపులు , త్రాగునీటికి ఆర్ ఓ ప్లాంట్స్ అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాట్ల పై మండలం వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని వసతి గృహాలకు కలర్ ఇవ్వడం జరిగింది... పెయింటింగ్ పూర్తి చేశారా, ఎక్కడైనా ఏమైనా సమస్యలున్నాయా హాస్టల్ వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకనూ ఏ హాస్టల్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఎన్ని రూములు ఉన్నాయి , ఏ ఏ పనులు ఇంకా పెండింగ్ ఉన్నవి, చేసిన పనులే కాకుండా ఇంకా మిగిలిపోయిన పనులను పూర్తి చేయాలనీ ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలి, పిల్లలు, వారి తల్లి తండ్రులు ఏమంటున్నారు అని వివరాలు అడుగగా హాస్టల్ లు అన్ని కలర్ వేసి నందున చాలా బాగా కనిపిస్తున్నాయి, పిల్లలు అందరు చాలా సంతోషం గా ఉన్నారని వార్డెన్ లు తెలిపారు.. వెల్ఫేర్ అధికారులందరు హాస్టల్ లను సందర్శించాలని తెలిపారు.జూమ్ మీటింగ్ లో వి సి హాలు నుండి అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు ) సుదీర్, ,డి ఆర్ డి ఏ శ్రీనివాస్, సాంఘీక సంక్షేమ అభివ్రుది అధికారి మల్లేశం, బి సి సంక్షేమ అధికారి ఉపేందర్, గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి, ,ఎస్సి, బి, సి, గిరిజన వసతి గృహాల వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ

- ప్రతి ఒక్కరూ 25% రాయితీ పొందాలి
- ప్రిన్సిపల్ సెక్రెటరీ దానం కిషోర్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 21 నగర నిజం :ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉంటుందని ,మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ అన్నారు.శుక్రవారము హైదరాబాద్ నుండి ప్రిన్సిపాల్ సెక్రటరి దానం కిషోర్ జిల్లా కలెక్టర్ లకు ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ 100% పూర్తి చేయాలనీ, చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉంటుందని , అర్బన్, రూరల్, గ్రామా పంచాయతి లలో లే అవుట్ రేగులరైజేషన్ 25 % స్కీం పై అవగాహనా కలిపించుకొని , ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని అన్నారు.

జిల్లా నుండి వి సి హాలు నుండి జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ పాల్గొని మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎల్ ఆర్ ఎస్ అప్లికేషన్ లు 36995 వచ్చాయని, 1130 ఫ్రీ పెయి డ్ చేయడం జరిగిందని, మిగతా వాటిని నెల 31వరకు పూర్తి చేస్తామని అన్నారు.వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా పంచాయతి అధికారి జయసుధ, మున్సిపల్ కమిషనర్ లు జాకీర్ అహమ్మద్, విక్రం సింహ రెడ్డి, వెంకటయ్య , వేనుగోపాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగం పై కాంగ్రెస్ సర్కార్ ది సవతి తల్లి ప్రేమ

- బీఆర్ఎస్వీ నాయకుడు వి. అశ్వంత్ కుమార్



కూకట్పల్లి మార్చి 21,(నగర నిజం ప్రతినిధి) :విద్యా వ్యవస్థ ను బలోపేతం చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం పై సవతి తల్లిప్రేమ చూపిస్తోందని బీఆర్ఎస్వీ నాయకుడు వి. అశ్వంత్ కుమార్ ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడిగా ఉందని, తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ విద్యా రంగానికి 7.5శాతం నిధులను మాత్రమే కేటాయించడం సిగ్గు చేటన్నారు. గత బడ్జెట్ 2024 -25లో విద్యా రంగానికి రూ.21389 వేల కోట్లకు కేటాయిస్తే ఈ 2025-26 , 23,108 కోట్లు కేటాయించిందన్నారు. దేశంలోని రాజస్థాన్, ఢిల్లీ లాంటి రాష్ట్రాలు విద్యపై 20శాతం పైగా ఖర్చు పెడుతుంటే మన రాష్ట్ర ప్రభుత్వం విద్యపై పెట్టే ఖర్చు 7 శాతం దాటలేకపోతుందని ఆయన విమర్శించారు. గత ఎన్నికల సమయంలో విద్యా రంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని ప్రగల్బాలు పల్కి, పోయినా బడ్జెట్లో, ఈ బడ్జెట్ లో కూడా నిరాశనే మిగిల్చిందన్నారు. విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని, అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తున్నది, గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7.3శాతం నిధులే కేటాయించి, వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదని, చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13శాతం నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 90శాతం మంది విద్యార్థులు బీసీ ఎస్సీ ఎస్టీ బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని, వారందరూ కూడా స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారన్నారు. విద్యా రంగ సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో బీఆర్ఎస్వీ విదా విభాగం ఉద్యమిస్తుందని ఆయన హెచ్చరించారు.

# హస్తినాపురంలో శ్రీ స్వర్ణగిరి కాంచీపురం సిల్క్స్ షోరూమ్ గ్రాండ్ ఓపెనింగ్






హస్తినాపురం/నగర నిజం : హస్తినాపురం మెయిన్ రోడ్లో శ్రీ స్వర్ణగిరి కాంచీపురం సిల్క్స్ షోరూమ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ నటి హనీ రోజ్ హాజరై రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, హస్తినాపురం వాసులకు ప్రఖ్యాత కాంచీపురం సిల్క్ వస్త్రాలు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందని, ఈ షోరూమ్ విశిష్టమైన శారీస్, ట్రెండీ డిజైన్స్ను అందిస్తూ మంచి సేవలందించాలని ఆకాంక్షించారు.నిర్వాహకులు మాట్లాడుతూ, శ్రీ స్వర్ణగిరి కాంచీపురం సిల్క్స్ షోరూమ్ను హస్తినాపురంలో ప్రారంభించడం మాకు ఎంతో సంతోషంగాఉందన్నారు. మా షోరూమ్లో క్వాలిటీ మరియు ట్రెండ్స్కు ప్రాధాన్యం ఇస్తామని, ప్రత్యేకించి పట్టు, డిజైనర్, హ్యాండ్లూమ్ శారీస్తో పాటు, మహిళల కోసం చుడీదార్స్, గాగ్రాస్, వెస్ట్రన్ వేర్, ఇండో వెస్ట్రన్ వేర్ అందుబాటులో ఉంటాయన్నారు. మెన్స్ ,కిడ్స్ ఎత్నిక్ వేర్ కూడా మా షోరూమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని తెలిపారు.ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి రూ.1,000 కొనుగోలుపై వెండి లేదా బంగారు నాణెం ఉచితంగా అందజేస్తామని నిర్వాహకులు ప్రకటించారు. ఈ షోరూమ్ను సందర్శించే కస్టమర్లు అధిక స్థాయిలో ఆఫర్లను పొందే అవకాశముందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై, షోరూమ్ను పరిశీలించి అభినందనలు తెలిపారు. ప్రారంభోత్సవం ఎంతో ఘనంగా జరిగింది.



# ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన



కందుకూరు,మార్చి 21(నగర నిజం) : మండల పరిధిలోని ఆకుల మైలారం గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరంకు విశేష స్పందన లభించిందని మాజీ సర్పంచ్ గొరిగేకలమ్మ రాజు తెలిపారు.శుక్రవారం ఆమె ఆధ్వర్యంలో యశోద మలక్పేట్ ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి మరియు బిపి, షుగర్,దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్సలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ శ్వేత మాట్లాడుతూ,గ్రామీణా ప్రాంతాల్లోని ప్రజలు కార్పొరేట్ వైద్యానికి ఆమడదూరంలో ఉంటున్నారని ఇందుకు గాను గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకుని వైద్యులు ఇచ్చే సూచనలకు సరైన వైద్యం సకాలంలో తీసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు అశోక్ రాజు,మధుర,సిబ్బంది,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాదానం ఎంతో గొప్పది

- చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి
- విద్యార్థులను భవిష్యత్తు తరాలకు అందించడమే లక్ష్యం




మొయినాబాద్ మార్చి 21 (నగర నిజం): విద్యాదానం అన్ని దానాల్లోకంటే ఎంతో గొప్పదని సమాజానికి భావితరాలకు విద్యార్థులనుఅందించడమే తమ విద్యా సంస్థల ముఖ్య లక్ష్యమని చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్నగర్లో గల చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ యూనివర్సిటీలో అభ్యసించే విద్యార్థులను సమాజానికి భావితరాలకు అందించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. నగర శివారులో హిమాయత్నగర్లో యూనివర్సిటీలో అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. భారత ప్రభుత్వ విద్యా మంత్రుత్వ శాఖ ఉన్నత విద్య శాఖ వారి పూర్తి అనుమతులతో ఈ విశ్వవిద్యాలయాన్ని వరంగల్ నుంచి హైదరాబాద్కు విస్తరించడం జరిగిందని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు తక్కువ ఫీజుతో విద్యను అందిస్తు ఉన్నత విద్యకు వచ్చే విద్యార్థులు 98 శాతం మార్కులు సాధించిన వారికి తక్కువ ఫీజులు తీసుకోవడం జరుగుతుందన్నారు. జరగనున్న యూనివర్సిటీలో స్నాతకోత్సవానికి ముఖ్య అతిధిగా డైరెక్టర్ ఆఫ్ ది నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మా సూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసర్చ్ సూర్యనారాయణమూర్తి, ఉమ్మడి ఏపీ మాజీ మంత్రి ఏనుగుల పెద్దిరెడ్డి తదితరులు రానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి సాత్వికరెడ్డి, వైస్ ఛాన్సలర్ శంకర్ంగం, రిజిస్ట్రార్ రవీందర్, పబ్లిక్ రిలేషన్ అధికారి గాదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన నాలాను పునరిద్దరించేందుకు చర్యలు

- తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్



మొయినాబాద్ మార్చ్ 21 (నగర నిజం)సురంగల్ గ్రామ శివారులో గల వరద కాల్వను పూడ్చి ప్రక్కనే ఉన్న వెంచర్ లో కలిపినట్టు తేదవడంతో తహసీల్దార్ గౌతమ్ కుమార్ సిబ్బందితో అట్టి స్థలాన్ని పరిశీలించి మండల సర్వేయర్ చేత సర్వే నిర్వహించారు.సురంగల్ సర్వే నెం.33, నజీబ్ నగర్ సర్వే నెం 74 మరియు కనకమామిడి సర్వే నెం 104 మూడు గ్రామాల మధ్య గల సహజ సిద్దమైన నాలా అక్రమణకు గురైనట్టు అధికారులు గుర్తించారు.మండలంలో ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, కబ్జాకు గురైన నాలా/వరద కాల్వను వెంటనే పునరుద్దరిస్తామని బాద్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు. ఆయన వెంట మండల గిర్దవర్ రాజేష్, సర్వేయర్ జలజ, చైన్ మెన్ అమర్ తదితరులు ఉన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో చేర్చడమే జెఎసి లక్ష్యం

- ఆటపాటలతో ఉధృతంగా కొనసాగిన ఫ్యూచర్ సిటీ పోరాట సభా
- ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే ఎక్కడికక్కడ స్తంభింప చేస్తాం
- ఫ్యూచర్ సిటీ జేఏసీ కమిటీ చైర్మన్ సీనియర్ జర్నలిస్టు వత్తుల రఘుపతి








మహేశ్వరం మార్చ్ 21 (నగరనిజం) :మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో విలీనం చేసెందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే ఫ్యూచర్ సిటీ పోరాటం మరింత ఉధృతం చేస్తామని మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ వత్తుల రఘుపతి పేర్కొన్నారు. మహేశ్వరం మండలం అమీర్ పేట్ లోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో మహేశ్వరం మండల ఫ్యూచర్ సిటీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో భారీ సభ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా వివిధ గ్రామాల నుండి జేఏసీ నాయకులందరూ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జేఏసీ కమిటీ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ వత్తుల రఘుపతి మాట్లాడుతూ, మహేశ్వరం ప్రాంతాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపితే మండల పరిధిలోని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందుతుందని ఆయన ప్రజలకు వివరించారు. మహేశ్వరం ప్రాంతానికి చెందిన నాయకులు మేల్కొనకపోతే మహేశ్వరం మరింత దిగజారి పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం స్థానికేతరులు మహేశ్వరం ప్రాంతాన్ని పరిపాలిస్తున్నప్పటికీ ఎందుకు అభివృద్ధి చెందలేకపోతుందనే విషయాన్ని స్థానిక నేతలు ఆలోచన చేసుకోవాలని ఆయన తెలిపారు. స్థానిక నేతలు పోరాడితేనే మహేశ్వరం ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. మహేశ్వరం ప్రాంతం మొత్తం బయట వ్యక్తులు చేతుల్లో ఉండడం వల్లనే అభివృద్ధి ఎంతో వెనకబడిపోయిందని ఆయన ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ కోసం తెగించి పోరాడతామని ఆయన కరాకండిగా ప్రభుత్వానికి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తరపున మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపే విధంగా స్థానిక ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశామని బిఆర్ఎస్ నాయకులు మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జెఎసి నాయకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కమిటీ నాయకులు సీనియర్ పాత్రికేయులు దోమ యాదగిరిరెడ్డి కట్టె కొమ్ముల జగన్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, కర్నాటి మనోహర్, స్వర్ణగంటి ఆనందం, అంగోత్ రాజు నాయక్, అల్వాల రవికుమార్, మునగపాటి నవీన్ దత్తు నాయక్, స్వర్ణ కంటి సుభాష్, రాయప్పు, మల్లేష్ యాదవ్, వర్కల యాదగిరి గౌడ్, హనుమగల చంద్రయ్య, ఎద్మ మోహన్ రెడ్డి, నందిగామ నర్సింహ్మా, ఆవుల యాదయ్య, తదితరులు భారీగా పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయం పున ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఆహ్వాన పత్రిక



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 21 నగర నిజం ఈనెల 26న షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం దేవాలయ అయ్యప్ప స్వామి దేవాలయం పున ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపన్న గారికి ఆహ్వాన పత్రికను అందజేసిన అయ్యప్ప దేవాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు, అయ్యప్ప భక్త సమాజం.. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, అయ్యప్ప సేవా సమితి కమిటీ అధ్యక్షులు బాల్రెడ్డి, కమిటీ సభ్యులు లక్ష్మయ్య యాదవ్, హరి జీవన్, బంటారం సుదర్శన్ గౌడ్,జిల్లెల వెంకట్రెడ్డి, అశోక్ గౌడ్, కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, బంటారం జంగయ్య గౌడ్, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడుగా నియమితులైన రాజ్ భూపాల్ గౌడ్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మక్తగూడ రాములు గౌడ్



**షాద్నగర్ ప్రతినిధి మార్చి 21 నగర నిజం భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన రాజ్ భూపాల్ గౌడ్ ని మక్తగూడ రాములు గౌడ్ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ భూపాల్ గౌడ్ నాయకత్వంలో జిల్లాలో మరింత బలపడుతుందని ఆయన ఆశాభావం చేశారు.**

# పదో తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్



నారాయణపేట,మార్చి 21, (నగర నిజం ):పదవ తరగతి విద్యార్థులారాపదవ తరగతి పరీక్షలే మీ జీవిత గమ్యానికి మలుపు దారి అని ధన్వాడ మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు. మంత్రోనిపల్లి ఎం. నర్సింలు అన్నారు. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థుల పట్ల నమ్మకంతో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించండని,విజయం కన్నా ప్రయత్నం గొప్పది.! ఒత్తిడితో ఆలోచించకండి.ప్రశాంతమైన ఆలోచనలతో పరీక్షలకు హాజరు అవ్వండి...మీ హాల్ టికెట్ తో సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోండి. మార్గదర్శకాలను అనుసరించండి, ప్రశాంతంగా ఉండండి, సమయాన్ని తెలివిగా ఉపయోగించండి. తమ ప్రతిభను చేయించాలన్నారు. అందరికీ ఆయన బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు.

## అప్పులు ఆకాశంలో అభివృద్ధి పాతాళంలో కాంగ్రెస్ ప్రభుత్వం 15నేలల్లో చేసిన అప్పు లక్షా 58 వేల కోట్లు శాసన మండలి ఆవరణలో బీఆర్ఎస్ ఎమ్మెల్సిల నిరసన





షాద్నగర్ ప్రతినిధి మార్చి 21 నగర నిజం అప్పులు తేవడం తప్ప హామీలు అమలు చేయడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు శాసన మండలి ఆవరణలో కాంగ్రెస్ ప్రభుత్వం పై నీరసన తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన 15 నేలల్లో ?1,58,000,00,00,000 అప్పు చేసింది కానీ అభివృద్ధి మాత్రం శూన్యం అని,రూ. లక్షా 58 వేల కోట్ల అప్పు చేసి మహిళలకు 2500 ఇవ్వలేరు,వృద్ధులకు 4000 పెన్షన్ ఇవ్వలేరు,ఆడపిల్లలకు స్కూటీలు ఇవ్వలేరు,తులం బంగారం ఇవ్వలేరని ఏపథకాని సరిగా అమలు పరిచకుండా అప్పులు చేసి ఏంచేస్తున్నారో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శాసన మండలి ఆవరణలో బీఆర్ఎస్ ఎమ్మెల్సిలు నిరసన చేసారు.

## సర్వే నెంబర్ 72లోమైన్స్, రెవెన్యూ అధికారుల విచారణ



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 21:వికారాబాద్ జిల్లా తాండూరు మండలం మల్కాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 72లో మైన్స్, రెవెన్యూ అధికారులు శుక్రవారం సంయుక్తంగా విచారణ జరిపారు. సర్వే నెంబర్ 72లో 20.03.2025 నుంచి 19.03.2045 వరకూ అనగా.. 20 సంవత్సరాల వరకు లీజులు ఉన్నాయని గనుల శాఖ ఏడి సత్యనారాయణ వివరించారు. ఇందుకుగాను ఎన్ఓసి కూడా రెవెన్యూ అధికారులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మరొక వైపు.. అనుమతులు లేకుండా అక్రమంగా నాపరాతి తవ్వకాలు చేపడితే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఇదిలావుండగా.. అక్రమ నావరాతి గనులకి విద్యుత్ కనెక్షన్లు తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించడం జరిగిందని తెలిపారు.

# వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

- వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు మాదిగ -కోళ్ల వెంకటేష్ మాదిగ





వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 21(ఎర్రమన్ను బాలరాజు)జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి జన్మదిన రోజు కావున శుక్రవారం నాడు తన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది పాల్గొన్నవారు వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు మాదిగ, మరియు కోళ్ల వెంకటేష్ మాదిగ లు , వై శాఖాపూర్ మాజీ ఎంపిటిసి సత్యం సాగర్ ,సీనియర్ జర్నలిస్టు ఎర్రమను బాలరాజు మాదిగ , తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

- మట్టి మాఫియా చేస్తున్న నిందితులపై నిత్యం ప్రత్యేక నిఘా
- మహేశ్వరం సిఐ హెచ్ వెంకటేశ్వర్లు





మహేశ్వరం మార్చ్ 21 (నగరనిజం) :అక్రమంగా ప్రభుత్వ భూమిలో నుండి అనుమతి లేకుండా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మహేశ్వరం సీఐ హెచ్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగారం గ్రామపంచాయతిలో గల సర్వేనెంబర్ 85 లో పక్క సమాచారంతో అక్రమంగా మట్టి తరలిస్తున్న 8 మందిని పట్టుకొని కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు. ఈ సంఘటనలో మూడు టిప్పర్లతో పాటు ఒక హిటాచిని సీజ్ చేసినట్లు తెలిపారు. మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమతి లేకుండా మట్టి తరలిస్తూ పట్టుబడితే వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. మట్టి మాఫియా చేస్తున్న నిందితులపై నిత్యం ప్రత్యేకంగా నిఘా ఉంటుందని సిఐ హెచ్చరించారు.

## ఎల్. ఆర్. ఎస్ తప్పనిసరి మార్చి 31 తర్వాత అక్రమ వెంచర్లపై చర్యలు తప్పవు

- సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి





వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 21 (ఎర్రమను బాలరాజు): అక్రమ వనపర్తి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నాడు కలెక్టర్ ఛాంబర్ లోని మున్సిపల్ అధికారులతో సమావేశం కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ లే అవుట్ యజమానులు, ప్లాటు యజమానులు త్వరగా మేల్కొనండి – వెంటనే ఎల్.ఆర్.ఎస్. క్రమ బద్ధీకరణ చేయించుకోండి గడువు ముగిసిన మార్చి 31 తర్వాత అక్రమ లే ఔట్ల పై కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అనుమతి లేని, అనధికార లే అవుట్లలో ప్లాట్లు కొన్నవారు ఎల్ఆర్ఎస్ ద్వారా రెగ్యులరైజ్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. జిల్లాల వారీగా ఎల్.ఆర్.ఎస్ పురోగతి పై హైదారాబాద్ మున్సిపల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంతకు ముందు 47,974 మంది ఎల్.ఆర్.ఎస్ కొరకు దరఖాస్తు చేసుకోగా వారిలో ఇప్పటి వరకు దాదాపు 37,401మంది ప్లాటు యజమానులకు డబ్బులు కట్టవలసిందిగా కోరుచు నోటీస్ లు జారిచేసినట్లు తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ లేని ప్లాటు యజమానులు 1217 మంది ఇప్పటి వరకు డబ్బులు కట్టినవారికి ప్లాటు క్రమబద్ధీకరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అక్రమ లే అవుట్ స్థలాల పై చర్యలు సైతం తీసుకోవడం జరుగుతుందని అందువల్ల జిల్లాలోని అక్రమ లే అవుట్ యజమానులు, ప్లాటు కొనుగోలు చేసిన వారు ప్రభుత్వం కల్పిస్తున్న సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అక్రమ ప్లాట్లను క్రమబద్ధీకరణ చేయించుకోవాలని కోరారు. ఇప్పుడు ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ చేయించుకునే వారికి 25 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందనిమార్చి 31 తర్వాత అక్రమ లే ఔట్లను ప్లాట్లు గా గుర్తించడం జరగదని హెచ్చరించారు. అందువల్ల జిల్లాలో ఎల్.ఆర్.ఎస్ లేని ప్లాటు యజమానులు జాగ్రత్త పడి గడువులోపల క్రమబద్ధీకరించుకోవాలని కోరారు. ఎల్.ఆర్.ఎస్ కొరకు ఇంతకు పూర్వం దరఖాస్తు చేసుకున్న ప్లాటు యజమానులకు ఫోన్ చేసి సమాచారం సైతం ఇవ్వడం జరుగుతుందన్నారు, సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో చక్రాల కింద నలిగిపోయిన పాల బుగ్గల చిన్నారి

- ఇంటి బయట ఆడుకుంటున్న ఏడాదిన్నర చిన్నారిపై నుండి దూసుకెళ్లిన ఆటో
- ఊటుపల్లి ఇంద్రారెడ్డి కాలనీలో ఘటన
- చిన్నారి కీర్తి కుటుంబానికి 3 లక్షల ఆర్థిక సాయం ఇప్పించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కాంగ్రెస్ నేత బండి వెంకటేష్ యాదవ్, సీపీఐ నేత నర్రాగిరి









రాజేంద్రనగర్, మార్చి 21(నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో దారుణం చోటుచేసుకుంది. ఇంటి బయట ఆడుకుంటున్న ఓ చిన్నారి ఉసురు తీసింది ఆటో ట్రాలీ ఆటో. తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటన శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లగూడ వద్ద శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.... కర్నూలు జిల్లాకు చెందిన శివశంకర్, రేణుక దంపతులు తమ ఏడాదిన్నర కూతురు కీర్తి తో ఇటీవల బతుకుదెరువు కోసం శంషాబాద్ కు వలస వచ్చారు. ఈ మేరకుగత కొంత కాలంగా శంషాబాద్ పరిధిలోని రాళ్లగూడ ఇంద్రారెడ్డి కాలనీ లో నివాసం ఉంటున్న వీరు కూలీ, నాలి చేసుకొని జీవనం సాగిస్తున్నారు. అయితే శుక్రవారం ఉదయం కీర్తి ఇంటి బయట ఆడుకుంటుంది. అదే సమయంలో ఇంద్రారెడ్డి కాలనీ వద్ద నిర్మాణంలో ఉన్న ఓ భవనానికి సిమెంటు లోడ్ తో వచ్చిన ఓ ఆటో ట్రాలీ అదుపుతప్పి బీభత్సం సృష్టించింది.అదుపుతప్పిన వేగంతో దూసుకొచ్చిన ఆటో ట్రాలీ....ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారి కీర్తి పైనుండి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ చిన్నారి కీర్తి అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. దీంతోతమ గారాల పట్టి కళ్ళముందే విలవిలలాడుతూ ప్రాణాలు కోల్పోవడంతో చిన్నారి తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. వివిధ జీవిలా పడి ఉన్న కీర్తిని గుండెలకు అద్దుకొని గుండెలవిసేలా రోదించారు. ఈ దృశ్యం అందర్నీ కలచివేసింది.మరోవైపు ప్రమాదానికి కారకుడైన ఆటో డ్రైవర్ ను స్థానికులు చితకబాది పోలీసులకు అప్పగించారు. అయితే ఆటో ట్రాలీ బీభత్సం ఘటన లో ఏడాదిన్నర చిన్నారి ప్రాణాలు కోల్పోవడంతో ఇంద్రారెడ్డి కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించిన పోలీసులు... నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

**● చిన్నారి కుటుంబానికి 3 లక్షల ఆర్థిక సాయం**

ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించిన శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కాంగ్రెస్ నేత బండి వెంకటేశ్ యాదవ్ తో పాటు సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రాగిరి తదితర నేతలు ప్రమాదంలో మృతి చెందిన చిన్నారి కుటుంబాన్ని ఆదుకోవడానికి చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ప్రమాదానికి కారకుడైన ఆటో డ్రైవర్ తోపాటు నిర్మాణంలో ఉన్న ఇంటి యజమాని తో సంప్రదింపులు జరిపి చిన్నారి కుటుంబానికి మూడు లక్షల ఆర్థిక సాయం ఇప్పించడానికి కృషి చేశారు. అనుకోకుండా జరిగిన ఈ ప్రమాదంలో ఏడాదిన్నర చిన్నారి ప్రాణాలు కోల్పోవడం పట్ల శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కాంగ్రెస్ నేత బండి వెంకటేష్ యాదవ్ తో పాటు సీపీఐ మండల కార్యదర్శి నర్రాగిరి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

# ముంబాయి తీరానికి చేరుకున్న సీఐఎస్ఎఫ్ సైక్లోథాన్ సైకిల్ యాత్ర

- గెట్ వే ఆఫ్ ఇండియా వద్ద సైక్లోథాన్ సైకిల్ యాత్రకు గ్రాండ్ వెల్కమ్ చెప్పిన మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్, మహారాష్ట్ర ఉప లోకాయుక్త సంజయ్ భాటియా, బాలీవుడ్ సినీ నటులు సునీల్ శెట్టి, జాకీశ్రాఫ్
- తీర ప్రాంత రక్షణ కోసం సీఐఎస్ఎఫ్ సాహస యాత్ర
- గెట్ వే ఆఫ్ ఇండియా వద్ద అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- మార్చి 31న కన్యాకుమారికి చేరుకోనున్న సీఐఎస్ఎఫ్ సైక్లోథాన్ సైకిల్ యాత్ర









రాజేంద్రనగర్, మార్చి 21(నగరనిజం ప్రతినిధి):దేశ రక్షణలో తమ వంతు పాత్ర పోషిస్తున్న సీఐఎస్ఎఫ్ తీర ప్రాంత రక్షణ కోసం చేపట్టిన సాహస యాత్ర దిగ్విజయవంతంగా కొనసాగుతోంది. గుజరాత్, వెస్ట్ బెంగాల్ నుండి మొదలుకొని ముంబాయి మీదుగా కన్యాకుమారి వరకు 6553 కిలోమీటర్ల మేర తలపెట్టిన సీఐఎస్ఎఫ్ సైక్లోథాన్ సైకిల్ సాహస యాత్ర ఉత్సాహంగా కొనసాగుతోంది.గుజరాత్ తీర ప్రాంతం నుండి ఈ సాహస సైకిల్ యాత్ర మొదలైంది. ఈ తరుణంలో శుక్రవారం నాడు ముంబాయి తీర ప్రాంతానికి చేరుకున్న సీఐఎస్ఎఫ్ సైక్లోథాన్ సైకిల్ యాత్రకు చారిత్రక గెట్ వే ఆఫ్ ఇండియా వద్ద మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తో పాటు మహారాష్ట్ర ఉప లోకాయుక్త సంజయ్ భాటియా, బాలీవుడ్ సినీ దిగ్గజాలు సునీల్ శెట్టి, జాకీ ష్రాఫ్, బొమ్మన్ ఇరానీ, రిటైర్డ్ హాకీ స్టార్ రంజన్ నేగి, లలిత్ బాబర్,సీఐఎస్ఎఫ్ ఏడిజి (సౌత్ విభాగం) సుధీర్ కుమార్ తదితర ప్రముఖులు గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. తీరప్రాంత రక్షణ నేపథ్యంలో తీర ప్రాంతాల్లో నివసించే ప్రజల్లో చైతన్యం నింపడానికి సీఐఎస్ఎఫ్ సైక్లోథాన్ సైకిల్ యాత్ర కు శ్రీకారం చుట్టింది. తీర ప్రాంత భద్రతతో పాటు జాతీయ భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి సీఐఎస్ఎఫ్ ఈ చారిత్రక యాత్రకు శ్రీకారం చుట్టింది.మార్చి 7వ తేదీన గుజరాత్ నుండి మొదలుకొని దేశవ్యాప్తంగా వివిధ తీర ప్రాంతాల నుండి బయలు దేరిన సైక్లోథాన్ సైకిల్ యాత్ర బృందాలు..... మార్చి 31 నాటికి కన్యాకుమారికి చేరుకుంటాయి. ఈ నేపథ్యంలో దేశ ఆర్థిక రాజధాని ముంబాయి లోని గెట్ వే ఆఫ్ ఇండియా వద్ద సైక్లోథాన్ సైకిల్ యాత్రకు అపూర్వ రీతిలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఐఎస్ఎఫ్ నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను కట్టిపడేశాయి. తీర ప్రాంత రక్షణ కోసం ప్రజల్లో చైతన్యం తేవడానికి సీఐఎస్ఎఫ్ చేపట్టిన సైక్లోథాన్ సైకిల్ యాత్ర పై ప్రశంసల జల్లు కురిపించారు మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్, సినీ నటులు సునీల్ శెట్టి, జాకీ ష్రాఫ్.

# చిన్నారి మృతి దురదృష్టకరం - చైర్మన్ బండి గోపాల్ యాదవ్ -

- కీర్తి కుటుంబ సభ్యులను ఓదార్చిన శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కాంగ్రెస్ నేత బండి వెంకటేష్ యాదవ్,సీపీఐ నేత నర్రాగిరి



రాజేంద్రనగర్, మార్చి 21(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాళ్ళగూడ దొడ్డి వద్ద జరిగిన ప్రమాదంలో ఏడాదిన్నర చిన్నారి ప్రాణాలు కోల్పోవడం పట్ల శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ తో పాటు కాంగ్రెస్ నేత బండి వెంకటేష్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారి ఆటో ప్రమాదంలో మృత్యువాత పడటం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రాణాలు కోల్పోయిన చిన్నారి కీర్తి కుటుంబ సభ్యులను బండి గోపాల్ యాదవ్ తో పాటు బండి వెంకటేష్ యాదవ్ ఓదార్చారు. బతుకుదెరువు కోసం ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు ప్రాంతం నుండి శివశంకర్ రేణుక దంపతులు ఇటీవల శంషాబాద్ ప్రాంతానికి వలస వచ్చారని వారు తెలిపారు.రెక్కాడితే గానీ డొక్కాడని శివశంకర్ రేణుక దంపతుల కుమార్తె ఇలా అనుకోకుండా జరిగిన ప్రమాదంలో మృత్యువాత పడడం అత్యంత బాధాకరమన్నారు. చిన్నారి కుటుంబానికి సంపూర్ణ న్యాయం జరిగేలా చూస్తామని బండి గోపాల్ యాదవ్, కాంగ్రెస్ నేత బండి వెంకటేష్ యాదవ్ భరోసా ఇచ్చారు. ప్రమాదానికి కారకులైన వారి నుండి మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం ఇప్పించడానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. ప్రాణాలు కోల్పోయిన చిన్నారి కుటుంబానికి కారు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

**● చిన్నారి మృతి పట్ల సీపీఐ నేత నర్రాగిరి విచారం**

మరోవైపు శంషాబాద్ పరిధిలోని ఇంద్రారెడ్డి కాలనీ వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో ఏడాదిన్నర చిన్నారి కీర్తి మృతి చెందడం పట్ల శంషాబాద్ మండల్ సీపీఐ కార్యదర్శి నర్రాగిరి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. చిన్నారి మృతికి కారకుడైన ఆటో డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా చిన్నారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని నర్రాగిరి డిమాండ్ చేశారు.

# పంతంగి రాజ్ భూపాల్ గౌడ్‌ను ఘనంగా సన్మానించిన బుక్క వేణుగోపాల్

- రంగారెడ్డి బీజేపీ అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్ తో పాటు భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ యాదవ్ కు ఘనంగా సత్కారం





రాజేంద్రనగర్, మార్చి 21(నగరనిజం ప్రతినిధి):భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షుడిగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుక్క వేణుగోపాల్. ఈ మేరకు శుక్రవారం నాడు శంషాబాద్ పరిధిలోని రాల్లగూడ దొడ్డి వద్ద బుక్క వేణుగోపాల్ తన నివాసంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు రాజ్ భూపాల్ గౌడ్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ గ్రామానికి చెందిన యువ నాయకుడు పార్టీ సీనియర్ నేత పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాజ్ భూపాల్ గౌడ్ ను జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు గాను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, పార్టీ జాతీయ నాయకుడు డాక్టర్ లక్ష్మణ్ తో పాటు పార్టీ అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. రాజ్ భూపాల్ గౌడ్ సారథ్యంలో రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ పూర్వ వైభవానికి చేరుకుంటుందని బుక్క వేణుగోపాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి నానావల్ కుమార్ యాదవ్, నర్కుడ మాజీ సర్పంచ్ సిద్ధులు, బీజేపీ శంషాబాద్ మండలం ఉపాధ్యక్షుడు బురుకుంట సంజీవ, శంషాబాద్ మండల్ బీజేపీ నాయకులు గురు కుంట గోపాల్, ఎల్గని నాగేష్ గౌడ్, సంతోష్ గౌడ్, బొమ్మ నరసింహ, మెండే కుమార్ యాదవ్, కనకమామిడి కిట్టు (బీజేవైఎం నేత), పర్వతం వినోద్, దిరిశల నాగేశ్వరరావు, పొగాకు రామకృష్ణ, బురుకుంట భాస్కర్, నాగమల్లి శేఖర్, మేడి బాయ్ శ్రీనివాస్, కుమ్మరి భాస్కర్, నీరటి కుమార్, మంచే శ్రీను, కర్రే నరసింహ, తెలుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**● భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడికి బుక్క వేణుగోపాల్ ఘనంగా సత్కారం**

మరోవైపు భాగ్యనగర్ (హైదరాబాద్) జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన నిరంజన్ యాదవ్ ను సైతం బుక్క వేణుగోపాల్ ఘనంగా సన్మానించారు. నిరంజన్ యాదవ్ చురుకైన నాయకుడని, నిరంజన్ యాదవ్ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా పరిధిలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నానావల్ కుమార్ యాదవ్, నర్కూడ మాజీ సర్పంచ్ సిద్ధులు, బీజేపీ శంషాబాద్ మండల్ సీనియర్ నాయకులు బూరుకుంట గోపాల్, ఎలుగని నాగేష్ గౌడ్, మెండే కుమార్ యాదవ్, కుమ్మరి భాస్కర్, కర్రే నరసింహ, తెలుగు శ్రీకాంత్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బంటారం మల్లేష్ గౌడ్ తన సొంత ఖర్చులతో పదవ తరగతి విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించారు




షాద్ నగర్ ప్రతినిధి మార్చి 21 నగర నిజం నందిగామ మండల పరిధిలో ని చేగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చేగూరు నుండి నందిగామ వరకు పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అయినవి కనుక చేగూర్ ZPHS స్కూల్ విద్యార్థులకు బంటారం మల్లేష్ గౌడ్ ఆల్ ది బెస్ట్ చెప్పి పరీక్షలు బాగా రాయాలి స్కూల్ కి తల్లిదండ్రుల కు మంచి పేరు తేవాలని కోరారు మరియు ఉచితంగా రవాణా సౌకర్యం కల్పించడం జరిగింది.విద్యార్థులు మరియు ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది మల్లేష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ' ఘనంగా మహేష్ జన్మదిన వేడుకలు '



ఇబ్రహీంపట్నం, మార్చి 21 ( నగరనిజం ) : ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని మంగళ్పల్లి గ్రామానికి చెందిన కీలుకత్తి మహేష్ కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని పలువురు నాయకులు, అభిమానులు, స్నేహితులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన స్నేహితులు మహేష్ యొక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్నేహితులు మాట్లాడుతూ... మహేష్ ఆయుష్,ఆరోగ్యాలతో కలకాలం జీవించాలని ఆకాంక్షించారు. రియల్ ఎస్టేట్ రంగంలో మరింతగా ఎదగాలని, తన వ్యాపారం మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నీతి, నిజాయితీగా పనిచేసే నాయకులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. మహేష్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పలువురు స్నేహితులు ఆకాంక్షించారు. అనంతరం వినోబానగర్ లోని స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ అంధ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. జన్మదిన వేడుకల్లో స్నేహితులు చెనమోని రమేష్, మహిపాల్, శేకర్, శ్రీనివాస్, లింగం, ఆనంద్, కోటి, శ్రీను, సంతోష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మంచి రోజులు వచ్చాయి..!

- ఎస్సీ వర్గీకరణ, బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మక నిర్ణయం
- బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి
- మంచాలలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



ఇబ్రహీంపట్నం, మార్చి 21 ( నగరనిజం ) : తెలంగాణ రాష్ట్రానికి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి మంచి రోజులు వచ్చాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బీసీ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంపై శుక్రవారం మంచాల మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాఘవ కురుమ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులను అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదం తెలపడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చుతున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందని చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు జయమ్మ, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సికిందర్ రెడ్డి, యువజన నాయకులు కొంకణి విజయ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకం

- అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట
- కప్పపహాడ్ కాంగ్రెస్ నాయకులు ఉడుతల సతీష్ గౌడ్



ఇబ్రహీంపట్నం, మార్చి 21 ( నగరనిజం ) : విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బలహీన వర్గాల ప్రాతినిధ్యం పెంచడానికి బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టడం చారిత్రత్మక నిర్ణయమని కప్పహహడ్ కాంగ్రెస్ నాయకులు ఉడుతల సతీష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదంతో.. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందనే సత్యం నిరూపితమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని ఇచ్చిన హామీకీ కట్టుబడి కులగణన చేపట్టి ఆ రిపోర్టు ఆధారంగా అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి దానిని అమోదింపజేయడం జరిగిందని అన్నారు. రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ లో పెట్టేలా కేంద్రం పై ఒత్తిడి తేవడానికి రాష్ట్ర ప్రభుత్వానికి రాజకీయాలు పక్కన పెట్టి అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. బీసీ రిజర్వేషన్లు అమలు ద్వారా సామాజిక న్యాయానికి కేరాఫ్ గా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకొని కాంగ్రెస్ చరిత్ర సృష్టించిందని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింతగా అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# నీటి బొట్టు.... ఒడిసి పట్టు

- నేడు ప్రపంచ జల దినోత్సవం
- సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ ఉషారాణి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 21 నగర నిజం: జీవరాశి మనుగడకు జలమే ఆధారం నీరే ప్రాణదారం అని వికారాబాద్ సెంట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ ఉషారాణి అన్నారు. నీటిని వృధా చేయకుండా అవసర నిమిత్తమే వాడుకోవాలి అన్నారు. నీటి విలువను తెలియ చెప్పడానికి కొన్ని విషయాలు మాట్లాడారు.నీరు అమృతతుల్యం. నీటి విలువ తెలియక కొందరు వృధా చేస్తుంటారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల్లో చెరువులు కుంటల్లో మీరు ఇంకిపోతుంటుంది. ప్రాజెక్టులు అడుగంటాయి. భూగర్భ జలాలు పాతాళానికి పడిపోతున్నాయి. అసలే వేసవి కావడంతో మండుతున్న ఎండలతో బోరుబావులు ఎండిపోతున్నాయి. దీంతో తాగునీటి సమస్య రోజురోజుకు ఉధృతం రూపం దాలుస్తుందన్నారు. నీరు పుష్కలంగా అందుబాటులో ఉన్నప్పుడు దాని విలువను గుర్తించకుండా యదేచ్ఛగా వినియోగించిన వారు అదే నీరు దొరకని పరిస్థితులలో గుక్కెడు నీటి కోసం అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. ఇప్పటికీ మేలుకోక ప్రత్యామ్నాయ మార్గాలు వెతుకుతున్నారే గాని, నీటి సమస్య పునరావృత్తం కాకుండా చూసుకోవడం లేదన్నారు. మానవాళికి మనుగడనిస్తున్న నీటి ప్రాముఖ్యతను గుర్తించిన కొన్ని దేశాలు. నీటి సంరక్షణ కోసం చేపట్టాల్సిన కార్యక్రమాన్ని వివరించేందుకు ప్రతి ఏటా మార్చి 22న ప్రపంచ జిల్లా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు అన్నారు.ధ

# ఆర్ట్ సెంటర్ లో నూతన డ్రగ్ ఔషధం ప్రారంభం



- డిప్యూటీ డిఎంహెచ్ఓ రవీంద్ర యాదవ్

నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 21:::వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం ఆర్ట్ సెంటర్ లో నూతన డ్రగ్ ఔషధంను 6hp (600mg) డిప్యూటీ డిఎంహెచ్ఓ రవీంద్ర యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు టీబీ వ్యాధి సోకకుండా గతంలో ఆరు నెలలు మందులు వాడాల్సి ఉండేది.. ప్రసూతం ఈ యొక్క డ్రగ్ 6 (600) మందు వలన 28 రోజులకే కుదించడం జరిగింది....టీబి సోకకుండా 6 ఇవ్వడం జరుగుతుంది... జీవితంలో టీబీ సోకదు. రోగస్తులు ఎవరు కూడా భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సమీవుల్లా, ఫార్మసిస్ట్ రమేష్, రవికుమార్, స్టాఫ్ నర్స్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రజకులకు దేశమంతా ఒకే రిజర్వేషన్ వర్తింపజేయాలి

- రజకుల సమస్యలపై మండలి లో చర్చించాలని మల్లన్నను కోరిన కొలిపాక లక్ష్మణ్



నగర నిజం న్యూస్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే అంశాన్ని మండలలో మాట్లాడాలని తీన్మార్ మల్లన్న కోరిన రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిపాక లక్ష్మణ్, శుక్రవారం హైదరాబాదులోని ఉప్పల్ క్యూ న్యూస్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసిన రజక రిజర్వేషన్ సమితి తెలంగాణ కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా తీన్మార్ మల్లన్న కలుసుకొని మెమరాండం అందజేశారు. అనంతరం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక మాట్లాడుతూ తెలంగాణలో రజకులు బాగా వెనుకబడి ఉన్నారని ఆర్థికంగా చాలా బలహీనంగా ఉన్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఒకే కుల వృత్తి చేసే రజకులకు విభిన్న రిజర్వేషన్లు ఉండడం రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అసమానతలు ఏర్పడుతున్నాయని దేశవ్యాప్తంగా ఒకే రిజర్వేషన్ కల్పించి తెలంగాణ రాష్ట్రంలోని రజకులకు న్యాయం చేసే విధంగా శాసనమండలిలో రజకుల తరఫున గళం విప్పాలని తీన్మార్ మల్లన్న కు వినతి పత్రం సమర్పించిన కొలిపాక లక్ష్మణ్ తదితరులు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చాగంటి వెంకటేష్, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక రాములు, కాప్రా మండల అధ్యక్షులు పలాస సాయికుమార్, పోచంపల్లి మండల అధ్యక్షులు అమనగంటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 21 ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోని శుక్రవారం నాడు రోజున వనపర్తి ఎమ్మెల్య శతూడి మేఘా రెడ్డి గారి చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 4 వ వార్డ్ కు చెందిన బి సత్తన్న కు 60,000 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగింది పాల్గొన్న నాయకులు వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ వార్డు నాయకులు ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ తదితరులు. పాల్గొన్నారు.

# వెన్నెముక సమస్యతో బాధపడుతున్న గౌరవ్ గౌడ్ తల్లికి 2,లక్షల శాంక్షన్ లెటర్ ,అందజేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**నగర నిజం : ప్రతినిధి, చైతన్యపురి నగర నిజం /: చైతన్యపురి డివిజన్ లోని భవాని నగర్ కాలనీవాసి సంధ్య గారి కుమారుడు గౌరవ్ గౌడ్ వయస్సు-24.వెన్నెముక సమస్యతో బాధపడుతున్నాడని ఆపరేషన్ నిమిత్తం ఖర్చు అవ్వుతుందని ఎల్ వో సి కావాలని చైతన్యపురి డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి సహాయం కోరడంతో వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఒక్కరోజులోనే 2లక్షలు శాంక్షన్ లెటర్ తెప్పించి గౌరవ్ గౌడ్ తల్లికి ఇవ్వడం జరిగింది.**

# చిన్నారి మృతి దురదృష్టకరం

## -మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ -

కీర్తి కుటుంబ సభ్యులను ఓదార్చిన శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కాంగ్రెస్ నేత బండి వెంకటేష్ యాదవ్,సీపీఐ నేత నర్రాగిరి







రాజేంద్రనగర్, మార్చి 21(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాళ్ళగూడ దొడ్డి వద్ద జరిగిన ప్రమాదంలో ఏడాదిన్నర చిన్నారి ప్రాణాలు కోల్పోవడం పట్ల శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ తో పాటు కాంగ్రెస్ నేత బండి వెంకటేష్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారి ఆటో ప్రమాదంలో మృత్యువాత పడటం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రాణాలు కోల్పోయిన చిన్నారి కీర్తి కుటుంబ సభ్యులను బండి గోపాల్ యాదవ్ తో పాటు బండి వెంకటేష్ యాదవ్ ఓదార్చారు. బతుకుదెరువు కోసం ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు ప్రాంతం నుండి శివశంకర్ రేణుక దంపతులు ఇటీవల శంషాబాద్ ప్రాంతానికి వలస వచ్చారని వారు తెలిపారు.రెక్కాడితే గానీ డొక్కాడని శివశంకర్ రేణుక దంపతుల కుమార్తె ఇలా అనుకోకుండా జరిగిన ప్రమాదంలో మృత్యువాత పడడం అత్యంత బాధాకరమన్నారు. చిన్నారి కుటుంబానికి సంపూర్ణ న్యాయం జరిగేలా చూస్తామని బండి గోపాల్ యాదవ్, కాంగ్రెస్ నేత బండి వెంకటేష్ యాదవ్ భరోసా ఇచ్చారు. ప్రమాదానికి కారకులైన వారి నుండి మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం ఇప్పించడానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. ప్రాణాలు కోల్పోయిన చిన్నారి కుటుంబానికి కారు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

### చిన్నారి మృతి పట్ల సీపీఐ నేత నర్రాగిరి విచారం

మరోవైపు శంషాబాద్ పరిధిలోని ఇంద్రారెడ్డి కాలనీ వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో ఏడాదిన్నర చిన్నారి కీర్తి మృతి చెందడం పట్ల శంషాబాద్ మండల్ సీపీఐ కార్యదర్శి నర్రాగిరి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. చిన్నారి మృతికి కారకుడైన ఆటో డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా చిన్నారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని నర్రాగిరి డిమాండ్ చేశారు.

# మాస్టర్స్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌లో

# క్రాష్ కోర్స్ అడ్మిషన్లు ప్రారంభం







ఎల్బీనగర్/ నగర నిజం: ఎల్బీనగర్, చింతలకుంట అభ్యుదయ నగర్ లో వ్యవస్థాపకులు అనిల్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన మాస్టర్స్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో క్రాష్ కోర్స్ లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మా వద్ద షార్ట్ టర్మ్ క్రాష్ కోర్స్ అనుభవజ్ఞులైన అధ్యాపకులతో అందుబాటు ఫీజుతో డే స్కాలర్ అండ్ హాస్టల్ సదుపాయంతో అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎల్బీనగర్ లో పరిధిలో మేమే నెంబర్ వన్ అని జనవరిలో జిఇఇ మెయిన్స్ లో 99.76 శాతం వచ్చిందని అన్నారు. ఇంటర్ లో మంచి ఉత్తీర్ణతతో పాస్ అయిన వారికి మంచి రాయితీ ఉంటుందని అన్నారు. కావున ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కొరకు గూగుల్లో మాస్టర్స్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ డాట్ ఇన్ అని టైప్ చేస్తే తెలుస్తాయని అన్నారు.

ఫోన్ ద్వారా అయితే 8096005552 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

# బెట్టింగులు వేసి మీ జీవితాలను నాశనం చేసుకోకండి : లాల్ కోటప్ప



వనస్థలిపురం/నగర నిజం : ఈనెల 22వ తేదీ నుండి జరిగే ఐపీఎల్ లో బెట్టింగులు వేసి మీ జీవితాలు నాశనం చేసుకొని మీ కుటుంబాలను బలి చేయకండని ప్రముఖ సామాజికవేత్త, సాహిత్యవేత లాల్ కోటప్ప అభిమానులకు యువతకు విజ్ఞప్తి చేస్తున్నారు. కేవలం క్రీడా స్ఫూర్తితో వినోదాత్మకంగా చూడాలని సూచిస్తూ సులువుగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఈ బెట్టింగ్ లు వేస్తూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని సులువుగా కాకుండా కష్టపడి డబ్బులు సంపాదించుకోవడం నేర్చుకోవాలని హితువు పలికారు.

